విశాఖ పట్నం వెళ్లే కార్మికుల వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న గౌస్‌దేశాయ్

కానరాని గోధుమ పిండి

- గొప్పలు చెప్పకుంటున్న ప్రభుత్వం - రేషన్‌షాపుల్లో లబ్ధిదారులకు అందని వైనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రేషన్ షాపుల్లో రూ.20కే కిలో గోధుమ పిండి ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చొప్పుకుంటున్నా రేషన్‌షాపుల్లో లబ్ధిదారులకు మాత్రం అందడం లేదు. ప్రభుత్వం చెప్పినట్లు గోధుమ పిండి ఇస్తున్నారోమే అని రేషన్ షాపుల వద్దకు వెళ్లిన లబ్ధిదారులకు నిరాశే దక్కింది..

రేషన్ కార్డుదారులకు రూ.20కే కిలో గోధుమ పిండి ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దీన్ని తొలుత పట్టణ ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో 1,228 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో 6,76,209 రేషన్ కార్డులు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 5,41,804 రేషన్‌కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా ఒకటో తేదీనే రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభం అవుతుంది. ఈ నెల రేషన్ పంపిణీ ప్రారంభమై రెండు రోజులైనా కర్నూలు నగరంలోని చాలా రేషన్ షాపుల్లో గోధుమ పిండి కనిపించలేదు. ప్రభుత్వం గోధుమ పిండి గురించి గొప్పలు చెప్పుకోవడంతో లబ్ధిదారులు గోధుమ పిండిని ఇస్తున్నారని ఆశతో వెళ్లారు. అక్కడ గోధుమ పిండి లేకపోవడంతో వారికి నిరాశే ఎదురైంది. మరో వైపు రేషన్ దుకాణాలకు జొన్నలు, రాగులు వచ్చినా బిల్లు రావడం లేదనే కారణంతో లబ్ధిదారులకు డీలర్లు పంపిణీ చేయలేదు. వాస్తవానికి రేషన్ షాపుల్లో నెలనెలా బియ్యం, కందిపప్పు, పంచదార పంపిణీ చేయాల్సి ఉంది. గత ఏడాది మార్చి నుంచి కందిపప్పు కేటాయించడం లేదు. దీంతో జిల్లాలో ఒక్క లబ్ధిదారునికి కూడా కందిపప్పు అందడం లేదు. కందిపప్పు పూర్తిగా నిలిపివేయడంతో పేదలు పప్పుచారుకు కూడా దూరమయ్యారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేయాల్సిన సరుకులను ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ వస్తుంది. గతంలో టిడిపి ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా అంటూ అవసరమైన సరుకులను రేషన్ షాపుల ద్వారా ఇచ్చేవారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యం మాత్రమే పూర్తిస్థాయిలో ఇచ్చారు. ప్రతి నెలా కందిపప్పు అరకొరగానే పంపిణీ చేశారు. పండుగ తోపాలకు ఫుల్‌స్టాఫ్ పెట్టారు. గత ఏడాది జూన్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా అన్ని సరుకులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. కాని ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా ఉంది. కనీసం కందిపప్పు కూడా సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారుల్లో నిరాశే మిగిలింది. పండుగలకు ప్రభుత్వం అన్ని రేషన్ సరుకులను ఇస్తుందని లబ్ధిదారులు ఆశించినా నిరాశే ఎదురైంది.

అందరికీ అందేలా చర్యలు

జిల్లాలో రూ.20కే గోధుమ పిండి పంపిణీ ఈ నెల 1 నుంచే ప్రారంభమైంది. అన్ని రేషన్ షాపుల్లో గోధుమ పిండిని అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు చేర్చడంలో కొంచెం ఆలస్యం అయి ఉండవచ్చు. లబ్ధిదారులందరికీ గోధుమ పిండి అందేలా చర్యలు తీసుకుంటాం.

- రాజారఘువీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి.

సిఐటియు విశాఖ మహాసభకు తరలిన కార్మికులు

- ఐదు బస్సులు, నాలుగు పోర్‌వీలర్స్‌బయలు దేరాయి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా ఆదివారం నిర్వహించే బహిరంగ సభకు కర్నూలు జిల్లా నుంచి కార్మికులు భారీఎత్తున తరలి వెళ్లారు. శనివారం సిఐటియు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు డి.గౌస్‌దేశాయ్ ఐదు బస్సులను కర్నూలు నుంచి బయలుదేరిన ఐదు బస్సులను,నాలుగు పోర్ వీలర్స్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈరోజు ఒక్కరోజు 500 మంది వెళ్లారు. గత రెండు రోజుల నుంచి రైళ్లలో ప్రయివేటు వాహనాల్లో మరో 300 మంది దాకా వెళ్లారని సిఐటియు నాయకులు తెలిపారు. గౌస్ దేశాయ్ మాట్లాడుతూ మనరాష్ట్రంలో తొలిసారి పారిశ్రామిక కేంద్రమైన విశాఖ పట్టణంలో సిఐటియు జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి , కార్మికుల పక్షాన పోరాడటానికి కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.రాముడు, ఎం.రాజశేఖర్, నరసింహా, అబ్దుల్ దేశాయ్, గురుశేఖర్ , మహ్మద్‌రఫి, బాలపీర తదితరులు నాయకత్వం వహించారు. **వెల్దుర్తి:** విశాఖపట్నంలో ఈనెల 4న నిర్వహించే సిఐటియు అఖిలభారత మహాసభల బహిరంగసభకు సిఐటియు మండల కన్వీనర్ ఎన్.రాజు ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఆదివారం విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభకు వెల్దుర్తి మోటార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఎన్.రాజు, కె.రాముడు, నాగరాజు, వెంకట రాముడు, లోకేష్, మళ్లీ బయలుదేరారు.

విశాఖ పట్నం వెళ్లే కార్మికుల వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న సర్పంచి బాలపీరా

ఫ్యామిలీ పెన్షనర్లకు తీవ్ర నష్టం

- సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

- బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యాకోబ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సుప్రీంకోర్టుతీర్పును కాలరాసి పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు తీవ్ర నష్టం చేశారని ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యాకోబు అన్నారు. శనివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో రెండు నెలలకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలోజిల్లా అధ్యక్షులు ఎ. రామలింగంఅధ్యక్షత వహించారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యాకోబ్ మాట్లాడుతూ ఈ మధ్యనే తమిళనాడు రాష్ట్ర కోయంబత్తూర్ లో జరిగిన జరిగిన ఆలిండియా బిఎస్ఎన్ఎల్ డిఒటి పెన్షనర్స్ అసోసియేషన్ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్‌లో చర్చించిన అంశాలను తీసుకున్న నిర్ణయాలను గూర్చి వివరించారు. ప్రధానంగా పెన్షన్ రివిజను, వాలిడేషన్ ఆఫ్ సిసిఎస్ పెన్షన్ రూల్స్ 1972ను ఫైనాన్స్ యాక్ట్ 2025లో చేర్చడాన్ని గురించి చర్చించారు. ఈ చర్య 1982లో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ అయినా నకారా జడ్జిమెంట్‌ను కాలరాయటము తప్ప మరేమీ కాదన్నారు. ఇది పెన్షనర్లకు ఫ్యామిలీ పెన్షనర్లకు తీవ్రమైనటువంటి నష్టదాయకమని తెలిపారు. భవిష్యత్తులో పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ ద్వారా సిగ్నేచర్ క్యాంపెయిన్ ద్వారా ఈమెయిల్ పంపడం ద్వారా ప్రధానమంత్రి , ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడానికి తీర్మానించామన్నారు. జిల్లా అధ్యక్షులు ఎ. రామలింగం జిల్లా కార్యదర్శి ఎల్. విజయభాస్కర్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి .మహేశ్వర రావు రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. వెంకట్రామిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు పి.మద్దిలేటి , జిల్లా కోశాధికారి ఖాజామొద్దీన్ , జిల్లా సహాయ కోశాధికారి షబ్బీర్ , సాదిక్ తదితరులు మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న యాకోబు

అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

- 37,752 మంది ఉల్లి రైతులకు రూ.128.33 కోట్ల పరిహారం - కోడుమూరులో ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ /కోడుమూరు

రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పటికీ ఉల్లి రైతులకు మాత్రం పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నదని వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ధరల స్థిరీకరణ పెట్టారన్నారు. శనివారం కోడుమూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉల్లి పంట నష్టపోయిన రైతులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అధ్యక్షతన ముఖ్యఅతిథి మంత్రి అచ్చన్నాయుడు బటన్‌నొక్కి ఉల్లి రైతులకు పరిహారం విడుదల చేశారు. అక్కడే నిర్వహించిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ... అకాల వర్షాల వల్ల కర్నూలు, కడప జిల్లాల్లో ఉల్లి రైతులు తీవ్ర నష్టం జరిగిందన్నారు. హెక్టారుకు రూ.50 వేలల పరిహారంగా రూ.128.33 కోట్లు 37,752 మంది రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. 'చెప్పిన మాట తప్పకుండా నెరవేరుస్తున్నామన్నారు. 2014-19లో వ్యవసాయ రంగానికి 'స్వర్ణ యుగమని, ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ రాష్ట్రమన్నారు. వ్యవసాయ-నీటిపారుదల రంగాలు అభివృద్ధికి కీలకమని మంత్రి పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు.. మార్కెట్ ఇంటర్వెన్షన్ మిరప, కోకో, పొగాకు, మామిడి రైతులకు సరైన ధరలు కల్పించామని మంత్రి తెలిపారు. మిరపకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌తో స్థిరత్వమని, కోకో రైతులకు కేజీకి రూ.50, మొత్తం రూ.15-20 కోట్లు, పొగాకుకు రూ.12 వేల గిట్టుబాటు, రూ.300 కోట్లు మామిడికి అందజేసామన్నారు. మంత్రి టిజి. భరత్ మాట్లాడుతూ వ్యవసాయంగా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే సంస్థలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంత చేస్తున్నప్పటికీ వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేయడం తగదన్నారు. వైసిపి ఓ డ్రామా పార్టీ అని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టిడిపి జెండా ఎగురవేసేలా చూడాలని ప్రజలను కోరారు. ఉల్లి రైతులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మంత్రి అచ్చన్నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాబోయే రోజుల్లో ఉల్లి పంటకు ప్రత్యామ్నాయంగా మండల శాఖ చేయాలని రైతులను కోరారు. రైతులు ఒకే పంట సాగు చేయకుండా అంతర్ పంటల సాగుకు సన్నద్ధం కావాలని కోరారు. ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఉల్లిపొగాకు రైతులను ఆదుకుంటామన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వైసిపి నేతల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని పేర్కొన్నారు. కర్నూలు ఎంపి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో వలసలు అత్యధికంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇక్కడ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తే పంటల సాగుకు ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. డి.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో నెలకొన్న సాగు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని కోరారు. జిడిపి ఎత్తును తగ్గించి కోడుమూరు పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికికృషి చేయాలని కోరారు. అనంతరం మంత్రి అచ్చన్నాయుడును స్థానిక నాయకులు, అధికారులు ఘనంగా సత్కరించారు., టిడిపి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ, గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్యేలు జయ నాగేశ్వర్ రెడ్డి శ్యాంబాబు కెడిసిసిబి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి ,మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని వరలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి , పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఎగ్జిబిషన్ స్టాళ్లను పరిశీలిస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, భరత్

అనస్థీషియా విభాగాధిపతి బాధ్యతల స్వీకరణ

సన్మానించిన జిజిహెచ్ సూపరింటెండెంట్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనస్థీషియా విభాగంలో నూతనంగా విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుధీర్ కుమార్ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఐసియు, ఎఎంసి, ఎస్ఐసియు , అన్ని ఆపరేషన్ థియేటర్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, రోగులకు అత్యుత్తమ సేవలు అందించే దిశగా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. అనస్థీషియా విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటరమణ, ప్రొఫెసర్ డాక్టర్ డివి.రామశివ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షునిగా క్రాంతినాయుడు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి)నూతన అధ్యక్షునిగా ఎట్టకేలకు పత్తికొండ నియోజకవర్గ కోఆర్డినేటర్, న్యాయవాది బి.క్రాంతినాయుడును శనివారం నియమించారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ క్రాంతినాయుడును నూతన అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు పంపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుని పార్టీని బలోపేతర చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

బ్యాడ్మింటన్ మహిళా జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఈ నెల 6 నుండి ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయం మహిళా బ్యాడ్మింటన్ పోటీలలో ఆర్‌యు మహిళా బ్యాడ్మింటన్ జట్టు పాల్గొంటుందని యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ శివకిశోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి వెంకట బసవరావు చేతుల మీదుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గతేడాది జరిగిన టోర్నీలో యూనివర్శిటీ తృతీయ స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది ప్రథమ స్థానం సాధించేందుకు కృషి చేయాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట బసవరావు క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రర్ డాక్టర్ బోయ విజయ్ కుమార్, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి, విజయ కుమారి, హేమంత్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కెవి. శివ కిషోర్ పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే ఇంటికే

-పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వీడండి-సిబ్బందికి కమిషనర్ పి.విశ్వనాథ్ హితవు

-3, 5వ శానిటేషన్ డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు

-పలు అక్రమాలు గుర్తించి- సిబ్బందిపై చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అవకతవకలు పాల్పడినా సంబంధిత ఉద్యోగి ఇంటికే వెళ్లాల్సి వస్తుందని, శుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. శనివారం తెల్లవారుజామున కమిషనర్ 3, 5వ శానిటేషన్ డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య పనుల నిర్వహణను పరిశీలించారు. తనిఖీల్లో పలు అవకతవకలు వెలుగులోకి రావడంతో కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత డిసెంబర్ నెలకు సంబంధించిన హాజరు పట్టికలో వరుసగా 15 రోజులపాటు హాజరు, గైర్హాజరు నమోదు చేయకుండా కేవలం చుక్కలు మాత్రమే పెట్టడంపై కమిషనర్ మండిపడ్డారు. అనారోగ్య కారణాలతో విధులకు రాని కార్మికుల స్థానంలో ఇతరులను నియమించుకునే విషయంలో పర్యవేక్షణ లేకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. 'మద్యం సేవించే అలవాటు ఉన్న వ్యక్తులకు కూడా బదులు అవకాశం ఇస్తారా?' అంటూ అధికారులను ప్రశ్నించారు. మౌర్యఇన్ సమీపంలోని మహమ్మదీయ వక్ఫ్‌బోర్డు కాంప్లెక్స్ వద్ద ప్రధాన రహదారి గుండా నెలల తరబడి చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ కాలువ పూర్తిగా పూడికతో నిండిపోవడంపై కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత షాపుల నిర్వాహకులకు శుభ్రతపై హెచ్చరికలు జారీ చేయడంలో శానిటేషన్ సిబ్బంది అలసత్వం ప్రదర్శించడాన్ని అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు సానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు శానిటేషన్ కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందరికీ ఉదయం 05:45 కల్లా ఎఫ్ఆర్ఎస్ పూర్తి చేసి విధుల్లోకి వెళ్లాలని చెప్పినా 07:30 వరకు వాహనాలు రహదారులపైకి రాకపోవడం ఏమిటి?" అంటూ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ..

తాను ఎవరినీ ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో మాట్లాడటం లేదని, నగరాన్ని శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. తాను కర్నూలులో ఉన్నంతకాలం అవకతవకలు, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వబోమని స్పష్టం చేశారు. పారిశుధ్య పనుల్లో దీర్ఘకాలిక సమస్యలు ఉంటే నిర్మాణాలు, ఆక్రమణల తొలగింపుల కోసం ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ 2వ డివిజన్‌లో హాజరు పట్టికను తనిఖీ చేశారు. తనిఖీల్లో కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఎం.శ్రీనివాసులు, నాగేశ్వరరావు, టిఎఇ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానకిరణం సావిత్రిబాయికి ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కార్పోరేషన్

సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావుపూలే భార్యగా మాత్రమే తెలుసు. సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో తొలిమహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేశారని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు జె. దివాకర్ అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి కర్నూలు నగరంలోని కార్మిక కర్షక భవనంలో ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. కెవిపిఎస్ కర్నూలు నగర కార్యదర్శి ఎం. భాస్కర్ అధ్యక్షత వహించారు. జె. దివాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్, టి.రాముడు, ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్ , సిఐటియు నాయకురాలు అరుణ మాట్లాడుతూ1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్‌గాంవ్‌లో సావిత్రిబాయి జన్మించిందన్నారు. సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువని చెప్పారు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికో పాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. 1847 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికలకోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారని తెలిపారు. ఈ పాఠశాల నడపటం , అప్పటి పెత్తందారీ వర్గాలకు నచ్చలేదని, దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారని అన్నారు. అనేక అవాంతరాలను ఎదుర్కొని పాఠశాలను నిర్వహించారని చెప్పారు. 19వ శతాబ్దంలో కుల వ్యతిరేక ఉద్యమాల్లో స్త్రీ హక్కుల పోరాటంలో సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర మరువలేమన్నారు. 1873లోనే సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారన్నారు. సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి ఆర్ నరసింహులు, ట్రెజరర్ సిహెచ్ సాయి, బాబా, నాయకులు సుధాకరప్ప, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ, కెవిపిఎస్ నగర అధ్యక్షుడు జి .ఏసు, నగర నాయకులు రామాంజనేయులు, ఎం.రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు రవీంద్ర టాలెంట్ స్కూలులో సావిత్రిబాయికి నివాళి అర్పిస్తున్న పిబివి సుబ్బయ్య , ఉపాధ్యాయులు

రవీంద్రలో సావిత్రిబాయి జయంతి

కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు మాధవ్ నగర్‌లో రవీంద్ర టాలెంట్ పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ పిబివి సుబ్బయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపల్ శారద కోఆర్డినేటర్స్ అక్తర్ బేగం సౌజన్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వొకేషనల్ లో సావిత్రి బాయి పూలే జయంతి

కర్నూలు నగరంలోని స్థానిక బి-క్యాంప్‌లోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజనీతి శాస్త్ర విశ్లేషకుడు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు వైవి. శివయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్, అధ్యాపకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసన్న కుమార్, వాణి ప్రసన్న, రామకృష్ణ, విజయశేఖర్, కృష్ణ మోహన్, మల్లికార్జున, సోమేష్, సుజాత, గిరిజారాణి, లక్ష్మి, ఉల్గోజి రావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు బి.క్యాంపు ఒకేషనల్ జూనియర్ కాలేజీలో సావిత్రిబాయి పూలేకు నివాళ్లు అర్పిస్తున్న ప్రిన్సిపల్ నాగస్వామినాయక్, వైవిశివయ్య

కెకెభవన్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయికి నివాళి అర్పిస్తున్న నాయకులు

వీకర్‌సెక్షన్ కాలనీ మణిదీప్‌స్కూల్లో సావిత్రిబాయిపూలేకు నివాళి అర్పిస్తున్న ఐద్వా రాష్ట్ర నాయకులు ఎన్.అలివేలు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా, మణిదీప్ స్కూర్ కరస్పాండెంట్ మేనక , ఉపాధ్యాయులు తదితరులు

కర్నూలులో సావిత్రిబాయి,మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న ఐద్వా జిల్లా కార్యదర్శి శ్యామల, పద్మ, తదితరులు

శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతరకు భద్రత కట్టుదిట్టం

- మహిళల రక్షణకు ప్రాధాన్యత - డీఎస్పీ భార్గవి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ భార్గవి

ఎమ్మిగనూరులో శ్రీనీల కంఠేశ్వర స్వామి జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని, జాతరలో మహిళా రక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని డీఎస్పీ భార్గవి తెలిపారు. శనివారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... ఈ నెల 5న జరగబోయే జాతరకు ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. ముఖ్యమైన జంక్షన్ పాయింట్లు, ఎగ్జిట్ పాయింట్ల వద్ద పోలీస్ సిబ్బంది నిరంతరం పహారా కాస్తారని చెప్పారు. పట్టణ సిఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

- శాస్త్రవేత్త డాక్టర్ దుర్గాప్రసాద్

రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - కోసిగి

నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఎస్ ఎ.ఎం.వరప్రసాద్, బనవాసి కెవికె ఆధ్వర్యంలో ఆముదం, నూనె గింజల పంటలపై రైతుల పొలాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం డాక్టర్ ఎం.సురేష్, డాక్టర్ పి.లక్ష్మమ్మ, బనవాసి కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాఘవేంద్ర చౌదరి, కామనదొడ్డి గ్రామ రైతులు ఈ.గురు స్వామి, ఈ.ఆంజనేయ, రామలింగ, ఈరన్న, సిబ్బంది ఈ.మధు, బి.హనుమంత నాయక్ పాల్గొన్నారు.

'కూటమి'లో అభివృద్ధి పనులు వేగవంతం

- సర్పంచి కొండా పురుషోత్తం

ప్రజాశక్తి - చిప్పగిరి

భూమి పూజ చేస్తున్న పురుషోత్తం

ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు పరుగులు వేగవంతం అయ్యాయని టిడిపి మండల కన్వీనర్, సర్పంచి కొండా పురుషోత్తం తెలిపారు. శనివారం కుందనగుర్తి గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో వైకుంఠం జ్యోతి ఇన్‌ఛార్జీ బాధ్యతలు చేపట్టాక ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు, భవన నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేస్తామన్నారు. టిడిపి నాయకులు హేమంతనేయులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గ్రామ సేవకుడు మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆర్థిక సాయం అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

మండలంలోని తంగరడోన గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు నారాయణ (32) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి ఆర్ఐ రంగస్వామి, విఆర్ఓ రామాంజనేయులును పంపించి పరామర్శించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.25 వేలు, గ్రామ సేవకులు కలిసి రూ.5 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడారు. నారాయణ గత 15 ఏళ్ల నుంచి గ్రామ సేవకునిగా అధికారులకు, గ్రామస్తులకు సహకరించేవారని తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామ సేవకులు ముక్కన్న, నల్లా రెడ్డి, హుస్సేని, రామకృష్ణ, బీరప్ప, నాగరాజు సంతాపం తెలిపారు.

ప్రజల మనస్సుల్లో నిలిచే వారే నిజమైన నాయకులు

- నూతన పాసు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రజలకు ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలపై ఫొటోల్లో కాకుండా ప్రజల హృదయాల్లో చోటు సంపాదించి నిలిచే వారే నిజమైన నాయకులని ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కున్నూరు గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైసిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజల వ్యక్తిగత ఆస్తులు, వాటికి సంబంధించిన పత్రాలపై, రైతుల పట్టాదారు పుస్తకాలు రీ సర్వేలో భాగంగా పొలం గట్లపై పాతే హద్దురాళ్లపై కూడా ఆయన ఫొటోను వేసుకున్నారని విమర్శించారు. అలాగే కున్నూరు గ్రామానికి తారు రోడ్డు, గ్రామంలో సిసి రోడ్లు, చెరువుకు సాగునీరందించి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత తనదేనన్నారు. తహశీల్దార్ బి.రాజేశ్వరి, ఎంపిడిఒ మణిమంజరి, సిఐ చంద్రబాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్లు ఎన్‌వి.రామాంజనేయులు, తిమ్మారెడ్డి, టిడిపి నాయకులు తిరుపతయ్య నాయుడు, రమణ చౌదరి, బేతాళ బడేసా, నజీర్ సాహెబ్, మహల్ రహంతుల్లా, రంగస్వామి నాయుడు, గోనెగండ్ల సర్పంచి హైమావతి, గౌవుండా రహంతుల్లా, కాంట్రాక్టర్ షెక్షావలీ, ఐరన్ బండ బాష, రాంపురం రఫీక్, రవితేజ పాల్గొన్నారు.

పాసు పుస్తకాలు అందుకున్న రైతులతో ఎమ్మెల్యే బీవీ

నిందితులపై చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నందవరం మండలం కనకవీడు గ్రామంలో వైసిపి కార్యకర్తలపై దాడి చేసిన టిడిపి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రిలో బాధితులను పరామర్శించారు. వారు మాట్లాడుతూ... కనకవీడు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కురువ విరుపాక్షి, కురువ సూరి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గ్రామం నుంచి ఎమ్మిగనూరుకు భారీ స్థాయిలో బైక్ ర్యాలీగా వెళ్తున్న సమయంలో.. టిడిపికి చెందిన నాయకుడు బోయ మల్లయ్య గారి ఈరన్న అడ్డంకులు సృష్టిస్తూ టిడిపి జెండాను ఎగురవేస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల సమయంలో కురువ విరుపాక్షిపై దొడ్డుకర్రతో తలపై బలంగా దాడి చేశారని చెప్పారు. దాడిని అడ్డుకునేందుకు వచ్చిన విరుపాక్షి బావమరిది కురువ సూరిపైనా దాడి చేసి గాయపరిచారని తెలిపారు. డీఎస్పీకి ఫిర్యాదు చేసి, న్యాయమైన విచారణ జరపాలని కోరారు. లక్ష్మికాంత్ రెడ్డి, గడ్డం నారాయణ రెడ్డి, పెద్ద ఈరన్న, కురువ గోవిందు, చంద్రబాబు, నరసింహులు, స్వామి దాసు, వెంకటరాముడు, బోయ రాజు, కురువ రంగస్వామి, పశువుల రాముడు, సారాయి ఈరన్న, కురువ రామలింగడు, కురువ వీరేష్, మతయ్య, సిమెన్, ఆనంద్, కొండన్న పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు

5వ రోజూ నిరవధిక దీక్షలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పెద్దహరివాణం మండలం చేసే వరకు పోరాటం ఆగదని మండల సాధన కమిటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, రాఘవేంద్రాచారి, మెడికల్ నాగరాజు, వీరేషప్ప, మధు, సున్ను సాబ్, కరియప్ప, తిమ్మప్ప, రంగస్వామి, ఆదెప్ప, నర్సారెడ్డి తెలిపారు. శనివారం 5వ రోజూ నిరవధిక నిరాహార దీక్షలో పోరప్ప గర్జప్ప, బిపి.మంజునాథ, పి.బాష, జాలవాడి రంగ స్వామి, నరసప్ప కూర్చున్నారు. రైతులు, గ్రామస్తులు దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపారు.

9న జాబ్ మేళా

- జ్యోతిర్మయి కళాశాల కరస్పాండెంట్ మురళీబాబు

ప్రజాశక్తి - ఆదోని

జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జ్యోతిర్మయి కళాశాల కరస్పాండెంట్ కెఎస్.మురళీ బాబు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదోని డాక్టర్ జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో జరిగే జాబ్‌మేళా గోడపత్రికను ప్రిన్సిపల్ స్వామినాథ్‌తో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... ఈనెల 9న రామజల రోడ్డులోని జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. ఇతర వివరాలకు 9703993995, 9177413642, 9985496587 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మురళీబాబు

పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ వితరణ

కంప్యూటర్, ప్రింటర్‌ను అందజేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఆదోనిలోని సెయింట్ ఆంథోని ఎయిడెడ్ తెలుగు మీడియం హై స్కూల్‌కు శ్రీమహాయోగి లక్ష్మమ్మ కోఆపరేటివ్ బ్యాంకు తరపున రూ.60 వేల విలువ గల కంప్యూటర్, ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. శనివారం బ్యాంకు వైస్ ఛైర్మన్ బి.లక్ష్మీనారాయణ శెట్టి, డైరెక్టర్లు ఎస్.హుస్సేన్ అహ్మద్, ఆర్‌ఎం విరుపాక్షి రెడ్డి, బ్యాంకు అసిస్టెంట్ సిఇఒ టి.మాధవరావు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు కేశవయ్య, ఉపాధ్యాయులు నిర్మల మేరీ, నరసన్న, నాగనాథ్, శాంతి, భారతి, సునందకు అందజేశారు. బ్యాంకు ఛైర్మన్ రాయచోటి రామయ్యకు, బిఎంఒ ఛైర్మన్ రాయచోటి సుబ్బయ్యకు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త ఉపాధ్యాయులు బాధ్యతతో పని చేయాలి : ఎంఇఒలు

ప్రజాశక్తి - ఆస్పరి

కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు బాగా పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఎంఇఒలు రాజేంద్ర ప్రసాద్, తిరుమలరావు తెలిపారు. శనివారం కొత్తగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్ బుక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మహా అవకాశం ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. ఎస్‌టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉరుకుందు, రామాంజినేయులు, సీనియర్ కార్యకర్తలు శ్రీనివాసులు, విశ్వనాథ్, లక్ష్మి పతి, జ్యోతి మూర్తి, నాగరాజు, రామాంజినేయులు పాల్గొన్నారు.

కిసాన్ కార్డులతో రైతులకు ఉపయోగం

- జాబ్ కం సంస్థ ప్రతినిధి మధు

ప్రజాశక్తి - మంత్రాలయం

కిసాన్ కార్డు కొన్న రైతులు పలు ప్రయోజనాలు పొందవచ్చని జాబ్ కం సంస్థ ప్రతినిధి మధు తెలిపారు. శనివారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో రైతులకు కిసాన్ కార్డు ప్రయోజనాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ... కిసాన్ కార్డు రూ.150 నుంచి రూ.200 విలువ ఉంటుందని, డబ్బులు చెల్లించి కొన్నవారికి మొబైల్‌లో ఒక యాప్ ఉంటుందని తెలిపారు. దాని ద్వారా దేశంలో రైతులు పండిస్తున్న పంటలు, వాటి ధరలు తెలుసుకోవచ్చని చెప్పారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎక్కడ ఎంత ఉందనే వివరాలు ఉంటాయని తెలిపారు. ఆధార్ కార్డు చూపించిన రైతులకు కిసాన్ కార్డు ఇస్తారని చెప్పారు. తిరుపతిలో ప్రధాన కార్యాలయం ఉందని, నేరగట్టు నాగేశ్వరరావు అనే వ్యక్తి సంస్థను నడిపిస్తున్నారని తెలిపారు. అందులో తాను ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పారు.

రైతుల నుంచి అక్రమ వసూళ్లు

కోసిగి మండలం పల్లెపాడుకు చెందిన మధుతో పాటు మరికొందరు చాలా గ్రామాల్లో రైతుల దగ్గర నుంచి కిసాన్ కార్డుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

'కూటమి' ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రయివేట్‌కు అప్పచెబుతూ తీసుకున్న నిర్ణయంపై వైసిపి న్యాయపోరాటం కూడా చేస్తోందన్నారు. పేదలకు అందాల్సిన వైద్యాన్ని కూడా ప్రయివేట్‌కు అప్పచెబుతూ కూటమి ప్రభుత్వం సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. గిట్టుబాటు ధర లేక నష్టపోయిన ఉల్లి రైతులకు అరకొర పరిహారం అందజేయడం తగదన్నారు. నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానస్థితికి చేరుకున్నా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారందరిపైనా అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. వేసవి కాలంలో ఆలూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కూటమి ప్రభుత్వ పెద్దలను కోరుతున్నామని అన్నారు.

ఉపాధి పనులపై ఆరా

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై రాష్ట్ర పరిశీలకులు జెఎస్.రాజు ఆరా తీశారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నూర్జహాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనులు 19వ రౌండ్‌కు సంబంధించిన వివరాలు సామాజిక తనిఖీలో రికార్డు ఆధారంగా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. గతంలో ఇక్కడ ఏపివోగా పనిచేసిన తిమ్మారెడ్డి, ఈసి సూర్య ప్రకాష్, ప్రస్తుత ఏపివో భక్తవత్సలం, పంచాయతీ రాజ్ ఎఇ మల్లయ్య పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన తప్పనిసరి

- డీఎస్పీ హేమలత

ప్రజాశక్తి - ఆదోని

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నప్పటికీ దాడులకు గురవుతూనే ఉన్నారని, రక్షణ చట్టాల గురించి అవగాహన కలిగి న్యాయం పొందాలని డీఎస్పి హేమలత సూచించారు. శనివారం ఆదోనిలోని ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ హోమ్‌లో ఎపిఎన్‌జిఒస్ అధ్యక్షులు ఉషా రాణి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళా ఉద్యోగులకు మెమోంట్ అందజేశారు. అంతకు ముందు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి పూలమాల వేసి నివాళులర్పించారు. డీఎస్పీ హేమలత మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ ముందుంటున్నారని, ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రధానంగా తలకు గాయాల వల్ల మరణాలు అధికం అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ... మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎన్‌జిఒ అధ్యక్షులు ఉషారాణి మాట్లాడుతూ... మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అసోసియేషన్ కార్యదర్శి బజారి, అసోసియేట్ ప్రెసిడెంట్ మంజునాథ్ పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు మెమోంటో అందజేస్తున్న డీఎస్పీ హేమలత

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఆదోనిలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలకు సింహ భాగంలో పదవులు కేటాయిస్తూ వారి సాధికారికతకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. సావిత్రి బాయి పూలే ఆశయాలకనుగుణంగానే టిడిపి పని చేస్తోందని చెప్పారు. నాయకులు జిందే శంకర్, మాజీ కౌన్సిలర్ అంజి, మండల అధ్యక్షులు శివప్ప, కోటి, గిడ్డయ్య, అంజనమ్మ, రాజు, శ్రీరాములు, పీరా, లక్ష్మన్న, హనుమేష్, శంకర్, వీరేష్, రాజారత్నం పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు పద్మబాయి, శ్యామలాదేవి, సువేదమ్మ, సులక్షణ, కోమలి, రేణుక, రాధ, జాన్ విక్టర్, లోక్య నాయక్, వైపి.రమేష్, నిరంజన్, కోటన్న, బసవరాజు, లాల్ గఫార్, నాగేష్, అహ్మద్ హుస్సేన్, గుర్రప్ప పాల్గొన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శశిధర్ పాల్గొన్నారు. **నందవరం** కస్తూర్బా గాంధీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే, ఆమె భర్త జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు శ్యామల, జిల్లా సహాయ కార్యదర్శి బి.పద్మ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** మండలం మాచుమాన్ దొడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శాంతిరాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇందిర, అపర్ణ, శారద, శరణమ్మ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.తిమ్మన్న, ఉపాధ్యక్షులు సుమాల రాజు, ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రాము, కెవిపిఎస్ నాయకులు సోగనూరు రాముడు, గంగన్న, భగవంతు, ప్రసాద్, మనోహర్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సిఇఒ తిరుమలరెడ్డి అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు. తిరుమలరెడ్డితో పాటు ప్రిన్సిపల్, అధ్యాపకులు కలిసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జీ విజయకుమార్, సీనియర్ అధ్యాపకులు శ్రుతి ప్రియా, సురేఖ, జ్యోతి, హరిణి, రాణి, గోరంట్ల, వెంకటేశ్వర్లు, వీరేష్, పాల్ రాజ్, నరసింహులు, విజయరాజ్, సంపత్, సోమేష్, వీరేష్, ధనుంజయ, గోవిందు పాల్గొన్నారు. **కౌతాళం**లోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పూలే జయంతి నిర్వహించారు. కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, పాఠశాల సెక్రటరీ మైనుద్దీన్, పర్యవేక్షకులు భీమేష్, రాజు, జయలక్ష్మి, ఉపాధ్యాయులు ఈరన్న, శిరీష, ముంతాజ్, శ్రీను పాల్గొన్నారు. **దేవనకొండ** పంచాయతీ ఆవరణలో, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పూలే జయంతి వేడుకలు వేర్వేరుగా నిర్వహించారు. సర్పంచి రంగ లక్ష్మి భర్త మాల బండ్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాముడు, పాఠశాల ప్రిన్సిపల్ సునీత, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సరోజ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎ.ఉచ్చీరప్ప, ఎక్స్ ఆర్మీ రామాంజినేయులు, నాగరాజు, పరమేష్, వీరయ్య, మహేష్ పాల్గొన్నారు. **హోళగుంద**లోని సీజనల్ హాస్టల్‌లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్.నాగ రాజు, ఉపాధ్యాయులు సోహెబ్, దుర్గయ్య, సీజనల్ హాస్టల్ సిబ్బంది సుజాత, ఈరమ్మ పాల్గొన్నారు. **హాలహర్వి** మండలం విరుపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు ధనలక్ష్మి, హిమశైలజను సన్మానించారు. ఉపాధ్యాయులు రామాంజనేయ, నాగ రాజు, వినయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే నిట్రవట్టి గ్రామంలోని సీజనల్ హాస్టల్‌లో ఉపాధ్యాయులు అయ్యన గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. **మంత్రాలయం** : పెద్దకడబూరు కెజిబివిలో పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ రుక్సానా, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, ప్రశాంత్ భూపాల్, నాయకులు శంకరయ్య, నల్లారెడ్డి, నాగేష్, కెజిబివి ఉపాధ్యాయులు సుభాషిణి, రేణుక, హెలెన్ సుమత, సుభద్ర, ఇందిరమ్మ, శిరోరి, భాగ్యలత, జానకి, మమత, నౌజియాఖానం, స్రవంతి, మనీషా పాల్గొన్నారు.

ఆదోనిలో నివాళులర్పిస్తున్న ఉమాపతి నాయుడు

నందవరం

దేవనకొండ

కౌతాళం

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాలు : ఎస్‌టియు

ప్రజాశక్తి - ఆస్పరి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తామని ఎస్‌టియు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేంద్రప్ప, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు తెలిపారు. శనివారం స్థానిక ఎంఆర్‌సి భవనం ఆవరణలో ఎస్‌టియు డైరీలు, క్యాలెండర్లను ఎంఇఒల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎస్‌టియు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉరుకుందు, రామాంజినేయులు, సీనియర్ కార్యకర్తలు శ్రీనివాసులు, విశ్వనాథ్, లక్ష్మి పతి, జ్యోతి మూర్తి, నాగరాజు, రామాంజినేయులు పాల్గొన్నారు.

అవార్డు మరింత బాధ్యత పెంచింది

- ఉత్తమ మహిళా ఉపాధ్యాయులు గౌతమి

ప్రజాశక్తి - ఆదోని

సౌత్ ఇండియా ఉమెన్ బెస్ట్ టీచర్ అవార్డు మరింత బాధ్యత పెంచిందని గ్రహీత కె.గౌతమి తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురు చైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అవార్డు ప్రదానం చేశారు. శనివారం ఆమె మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని జిల్లాకు ఐదుగురు మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేసినట్లు తెలిపారు. కర్నూలు జిల్లా తరపున ఆస్పరి కెజిబివిలో పనిచేస్తున్న తాను అవార్డును బిసివై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్, ప్రెసిడెంట్ వి.శ్రీనివాసరావు, స్టేట్ ప్రెసిడెంట్ పి.రామాంజనేయులు చేతుల మీదుగా అందుకున్నట్లు చెప్పారు.



అవార్డు అందుకుంటున్న గౌతమి

అశేష జనవాహిని మధ్య లాగుతున్న రథోత్సవం

కనుల పండువగా అంబా భవాని రథోత్సవం

ప్రజాశక్తి - కోసిగి

మండలంలోని ఆర్లబండ గ్రామంలో వెలిసిన అంబా భవాని అమ్మవారి రథోత్సవం శనివారం అశేష జనవాహిని మధ్య కనుల పండువగా సాగింది. వెంకమాంబ కృష్ణవదూత ఆశ్రమ పీఠాధిపతి మఠస్వాములు తాత, కృష్ణ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి, మంచాల సొసైటీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. సర్పంచి మల్లికార్జున, అయ్యప్ప, రామాంజనేయులు, పరశురాం, కాశీం పాల్గొన్నారు.

ఎపియుడబ్ల్యుజె మండల అధ్యక్షులుగా అంజి



ఎన్నికైన కార్యవర్గం

ప్రజాశక్తి - కౌతాళం

ఎపియుడబ్ల్యుజె నూతన కమిటీ మండల అధ్యక్షులుగా అంజి ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎపియుడబ్ల్యుజె కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాష, జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, తాలూకా అధ్యక్షులు జయరాజు, తాలూకా సహాయ కార్యదర్శిగా ఆరిఫ్ హాజరయ్యారు. మండల గౌరవాధ్యక్షులుగా రామాంజనేయులు, గౌరవ సలహాదారులుగా మహ్మద్, మండల అధ్యక్షులుగా అంజిని, ఉపాధ్యక్షులుగా శివకుమార్, సాధిక్, రాము, ఫరూక్, ప్రధాన కార్యదర్శిగా కాకం రామాంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బలరాం, కోశాధికారిగా అనిల్, సహాయ కార్యదర్శులుగా శరణం బసవ, ఉసేన్, తోవి ఈరన్న, రమేష్, బసవరాజు, సభ్యులుగా మహ్మద్, బసవ, రామ్మూర్తి, రమేష్ ఎన్నికయ్యారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి మాజీ ఎంపిపి రాఘువేణమ్మ భర్త సత్యనారాయణ రెడ్డితో కలిసి రూ.లక్ష విరాళం అందజేశారు. శనివారం మండలంలోని మాలపల్లి గ్రామంలో నివాసంలో గ్రామ పెద్దలకు విరాళం అందజేశారు. గ్రామంలో ఉన్న శ్రీఆంజనేయ స్వామి గుడి ఆధునికీకరణ పనులు చేపట్టారని, ఆలయ గోపురం నిర్మాణానికి తమ వంతు సహాయం అందినట్లు దాతలు తెలిపారు.

విరాళం అందజేస్తున్న దాతలు

IN THE COURT OF THE 1ST ADDL JUNIOR CIVIL JUDGE KURNOOL.
O.S. No. 47/2024
T. Venkatesh .... Plaintiff
Vs
R. Shyamalamma, W/o. Late R. Maddilety R/o. H.No. 38/95, Yerraburuju, Kurnool. ..... Defendents

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావాలోవాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 68,533-00లు ముందువడ్డీ, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 28-01-2026 తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టులు హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
కె. నాగరాజు
వాదిపరం అడ్వకేటు,
కర్నూలు.

IN THE COURT OF THE IVTH ADDL JR. CIVIL JUDGE, KURNOOL.
O.S. No. 65/2022
Muslim Welfare Association, Mujafar Nagar, Rep by its Presidents, Shaik Khasim, Miah, S/o. S. Nabisaheb (Late) Govardhana Nagar, Kalluru, Kurnool. Registred Society No. 255/2020, C/o. 77/396/ Govardhan Nagar, Opp. Sukheebava Hospital, Mujafar Nagar, Kallur, Kurnool Dist. **... Plaintiff**
Vs
1) P. Nagireddy, S/o. P. Rami Reddy, Business Agriculture, R/o. H.No. 51-15A-18-12-A, Vanijya Nagar, Kurnool.
2) N. Subash Chandra Bosu, S/o. Sunkesula Rambabu, Prop. of Leather Factory, Opp. Sukhee Bhava Hosptial, Mujafar Nagar, Kalluru, Kurnool City.

SUIT SUMMONS TO D1 TO D2

పై నెంబర్ లో వాది ప్లైంట్‌లో కనపరచిన 1,2, ఐటంల పైన దావా షెడ్యూలు ఆస్థిపైన 1) Payment Injenction restraining the defendnents from Interfare with the Masjid its compound wall works by the plaintiff society. 2) For Suit Casts and కోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణ ఉన్న 06-01-2026 తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు : Site belongs to all saheb masjid now premises of Asif Daula Masjid (Temporary Construction) and Hajarath Yousuf Sab Rehamathullha (Under Construction) in Sy. No. 524 of Kalluru, Mujafar Nagar Opp, Govardhananagar, SRO Kallur, RO of Kurnool, with the following boundaries EAST - Venture of Nagaprakash and Balaji, WEST-15 Feet Road and Fishers stock Point NORTH - Leather Factory of Defendent No-2 and NOOT Polish Stone Factory. SOUTH - Othere Houses and 40 Feet Road.
TOTAL Extent of AC 3.24 Cents
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
S. Shekeel Ahamad
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.
సెల్ : 9201833324

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

భూమి హక్కులను కాపాడతాం : మంత్రి బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

రైతుల భూమి హక్కులను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మీరాపురం గ్రామంలో తహశీల్దార్ నారాయణరెడ్డి అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రైతులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నూతన పట్టాదారు పాసుపుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్రతతో పాటు క్యూఆర్ కోడ్ మాత్రమే ఉంటుందన్నారు. ఏ రాజకీయ పార్టీ చిన్న హాలుగాని ఫోటోలు లేకుండా కూటమి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి



రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి

జగన్మోహన్ రెడ్డి ఫోటో పిచ్చితో 22 కోట్లు ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేసి రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటోను వేయించుకున్నారని విమర్శించారు. భూమి హద్దుల వద్ద ఫాతే సర్వే రాళ్లపై కూడా జగన్ మోహన్ రెడ్డి తన ఫోటోను వేయించుకున్నారని తెలిపారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మీరాపురం గ్రామంలో 1800 ఎకరాలలో 308 మంది రైతులకు ఎలాంటి తప్పులు లేకుండా పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగాగ్రామ పంచాయతీని రెవిన్యో డివిజన్ చేసినట్లు తెలిపారు. బనగానపల్లె ఇన్చార్జి ఆర్‌డిఒ నరసింహులు, ఎంపిడిఒ నాగరాజు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మంజుల, టిడిపి నాయకులు బత్తుల నారాయణరెడ్డి, యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బత్తుల బాలిరెడ్డి ,శివారెడ్డి, బత్తుల భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- కృషి, పట్టుదల, తపనతోనే విజయ శిఖరాలకు
- ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులతో కలెక్టర్ జి. రాజకుమారి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి, పట్టుదల, నేర్చుకోవాలనే తపనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలోని ఎపి మోడల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను స్వయంగా పరిశీలించారు. పాఠ్యాంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాలను చదివించి వారి అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై, రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలబెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన విధానంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, నేటి రోజుల్లో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో ముందుండాలంటే సరైన ప్రణాళికతో పట్టుదలగా చదవాలని సూచించారు. నేర్చుకోవాలనే తపనతో పాటు సానుకూల దృక్పథంతో అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఏ అంశం అర్థం కాకపోతే ఉపాధ్యాయులను నిర్భయంగా ప్రశ్నించి తెలుసుకునే తత్వం అలవర్చుకోవాలన్నారు. తద్వారా పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించవచ్చని అన్నారు. సబ్జెక్టులను యాంత్రికంగా కాకుండా వాటి సారాంశాన్ని లోతుగా అవగాహన చేసుకొని పాఠ్యపుస్తకాలను పఠనం చేయడం ద్వారా ఉన్నత విద్యకు పునాది పడుతుందన్నారు. జిల్లాలోని 281 పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు అన్ని శాఖల అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే తనకు కేటాయించిన ఎపిమోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో అభ్యాసన పద్ధతులపై ముచ్చటించామన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. జిల్లా స్థాయి స్పెల్ బి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు లోకేష్, షారాలను మోమెంటో, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ జనార్ధన్ రెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ నిత్యానంద రాజు, పాఠశాల ప్రిన్సిపల్ పిఎన్. మల్లికార్జునప్పతో పాటు ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా యాగంటి దేవస్థానం అభివృద్ధి

- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి
- దేవస్థాన కొత్త పాలకమండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-బనగానపల్లె

యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో పాలకమండలి చైర్మన్‌గా బండి మౌళీశ్వర రెడ్డి, పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. సభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యాగంటి దేవస్థానానికి రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామన్నారు. దేవస్థానంలో వసతి గృహాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. త్వరలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాలను నిర్మిస్తామని తెలిపారు. భక్తులు వాహనాలు నిలుపుకునేందుకు పార్కింగ్ స్థలం సక్రమంగా లేదని, వాహనాల పార్కింగ్ స్థలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. గతంలో దేవస్థానం ఆదాయం రూ.3 కోట్లు ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలలలో రూ.5 కోట్ల ఆదాయానికి చేరుకుందని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి సభ్యులు దేవస్థానం అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. పాలక మండలి సభ్యులు ఏ నిర్ణయం తీసుకున్నా తాము అండగా ఉంటామని తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి తీర్మానాలు చేసి పంపిస్తే కమిటీ సభ్యులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి మోహన్, బనగానపల్లె ఆర్‌డిఒ నరసింహులు, తహశీల్దార్ నారాయణరెడ్డి, పట్టణ, రూరల్ సిఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి, టిడిపి నియోజకవర్గ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కాత్రెడ్డి మల్లికార్జున రెడ్డి, పాతపాడు సర్పంచి బెడదల మహేశ్వరరెడ్డి, మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి , టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ లు దొనపాటి యాగంటి రెడ్డి, బత్తుల బాలిరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పెద్దరాజుపాలెం భూషన్న, టిడిపి అవుకు మండల అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి, బండి కుమార్ రెడ్డి, ఐఎన్. పక్కిరా రెడ్డి, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, మంచాల మద్దిలేటి రెడ్డి, కుక్కలగంట చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు నర్ల మదన మోహన రెడ్డి ,బత్తుల నారాయణరెడ్డి, సంగు శంకేశ్వర రెడ్డి, బండి హర్షవర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి బీసీజనార్ధన్‌రెడ్డి

కొత్త పాలకమండలి ప్రమాణం

ప్రముఖ శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బండి మౌళీశ్వర రెడ్డి, పాలక మండలి సభ్యులుగా నల్లమేకల రామశేఖర్, పి.శ్రీరాములు, టి.తిరుమలయ్య, జె.సురేష్, ఏ.రాజేష్, ఎం.జయలలిత, బి.సువర్ణ, ఎస్.మంజులాదేవి, ఎం.సుశీలమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు.

అందుబాటులో గోధుమ పిండి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అన్ని చౌక ధరల దుకాణాలలో గోధుమ పిండిని అందుబాటులో ఉంచినట్లు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నంద్యాల మునిసిపాలిటీ పరిధిలోని బొమ్మల సత్రం వార్డు నెంబరు-32 లో గల చౌక దుకాణం నెం. 1384121 ను జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తనిఖీ చేశారు. శనివారం జిల్లా పౌర సరఫరాల అధికారి జ్యోతి, రవిబాబుతో కలిసి జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల మునిసిపాలిటీ పరిధిలోని రేషన్ కార్డు దారులకు కిలో గోధుమ పిండిని రూ.20 కు అందిస్తున్నట్లు తెలిపారు. శనివారం రోజున బొమ్మల సత్రం వార్డు నెంబరు32 లోని చౌక దుకాణం నెం.1384121 వద్ద జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు గోధుమ పిండిని పంపిణీ చేశారు. నంద్యాల అర్బన్ ఏరియాలోని అన్ని చౌక ధరల దుకాణాలలో గోధుమ పిండిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చౌక దుకాణంలో నిత్యావసర వస్తువుల పంపిణీ విధానాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సిఎస్‌జిటి ఎంవిఎస్ఎస్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోధుమ పిండిని పంపిణీ చేస్తున్న జెసి

భూ సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు

మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

- ప్రజల సంతృప్తి పెంపే లక్ష్యంగా సమన్వయంతో కార్యాచరణ
- రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- కలెక్టర్ జి. రాజకుమారి

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో భూసమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో కలిసి రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.

అధికారుల వారీగా కేటాయించిన బాధ్యతలు

జిల్లా కలెక్టర్ : నిషేధిత భూముల జాబితాలో భూములను చేర్చడం

జాయింట్ కలెక్టర్ : ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్పు

- 22-ఏ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించిన భూములపై ఆర్‌డిఒ ఉత్తర్వులపై 30 రోజులలో అప్పీల్ పరిష్కారం.

ఆర్‌డిఒ: భూ వర్గీకరణ మార్పులు- 22-ఏ నిషేధిత భూముల జాబితా నుండి భూముల తొలగింపు- డిస్ప్యూట్ రిజిస్టర్‌లో చేర్పులు / తొలగింపులు

- రీసర్వే పూర్తైన గ్రామాల్లో సవరణలు (విస్తీర్ణ సవరణలు, సర్వే రికార్డుల మార్పులు, పట్టాదారు పేరు మార్పు, భూ వర్గీకరణ మార్పులు)

తహశీల్దార్ : కోర్టు ఉత్తర్వుల అమలు- సర్వే నంబర్ల చేర్పులు, మార్పులు

- నోషనల్ ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు,- జీరో ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు, - డూప్లికేట్ సర్వే నంబర్ల తొలగింపు

ఇక భూ సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేందుకు జిఎస్‌డబ్ల్యుఎస్ ద్వారా ఐదు కొత్త రెవెన్యూ సేవలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా అందిస్తున్న కొత్త రెవెన్యూ సేవలు- కోర్టు ఉత్తర్వుల ఆధారంగా మ్యుటేషన్- 2000 సంవత్సరానికి ముందు నమోదైన లావాదేవీలకు మ్యుటేషన్- అసైన్డ్ భూముల వారసులకు (ఇతర వారసత్వంతో పాటు) మ్యుటేషన్- తప్పిపోయిన / నకిలీ సర్వే నంబర్లను చేర్చడం లేదా తొలగించడం ఒక పట్టాదారుడికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ఉన్న చోట ఖాతాల తొలగింపు, అలాగే మరణించిన వ్యక్తుల భూములను చట్టబద్ధంగా నమోదు చేసి అనవసర ఖాతాల తొలగింపు భూసమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువుల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐలు

మంత్రి బీసీని కలిసిన సిఐలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని బనగానపల్లె నియోజకవర్గంలోని సిఐలు, ఎస్ఐలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికికి పుస్తకాలు, పెన్నులు అందించి పోలీస్ అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో శాంతి భద్రతల అంశంపై పోలీస్ అధికారులతో మంత్రి చర్చిస్తూ.. నియోజకవర్గంలో ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని మంత్రి బీసీ పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో బనగానపల్లె పట్టణ రూరల్ సిఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, నందివర్గం, బత్తుల భూపాలుడు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి : వ్యకాస

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఈ నెల 9, 10న పాములపాడులో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు అన్నారు. నందికొట్కూరు సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సంపంగి వెంకటేశ్వర్లు, సి నాగన్న, గోపాల్, స్వామి నాయుడులతో కలిసి ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా మహాసభలు 9, 10న పాములపాడు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలకు రాష్ట్ర నాయకులు, జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. మహాసభలో ప్రధానంగా భూమి, ఉపాధి, ఇల్లు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, ప్రజా పంపిణీ, కనీస వేతనం, అధిక ధరలు, విద్య, వైద్యం తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాకుల్ని కొట్టి గద్దలకు వేసిన చందంగా పరిపాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ పేరును తొలగించి జిరాంజి పేరు పెట్టడం విచారకరమన్నారు. చట్టాన్ని రక్షించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అర్హులైన పేదలందరికీ మూడెకరాల భూ పంపిణీ చేపట్టాలని, 5 సెంట్ల స్థలం ఇచ్చి రూ. 5లక్షలతో ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ ద్వారా కేరళ రాష్ట్రం తరహాలో ఇక్కడ 15 రకాల నిత్యావసర సరుకులు అందించాలని, తెలంగాణలో ఇస్తున్న సన్నబియ్యాన్ని ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో శాతనకోట రాజు, విద్యానగర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రావు

ఆర్‌జెయుపి సంఘ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరణ డిఇఒ

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల : జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ఉపాధ్యాయ సంఘాలు బాధ్యతాయుతంగా మార్గదర్శకత్వ ధోరణితో వ్యవహరించాలని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి సూచించారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను డిఇఒ శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యా విధానాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని సూచించారు. ఆర్‌జెయుపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, విద్యా రంగం పరిరక్షణకు తమ సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రసాద్, సంఘ ప్రతినిధులు అన్నెం శ్రీనివాస రెడ్డి, శేషఫణి, నీలం వెంకటేశ్వర్లు, అపస్ జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వహించాలి : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలంలో ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమన్వయంతో విధులు నిర్వహించాలని ఇఒ ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లపై ఆయన దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో కలిసి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లను పకడ్బంధీగా చేయాలన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్ల నిర్వహణ పకడ్బంధీగా ఉండాలన్నారు. క్షేత్ర పరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేలా సూచిక బోర్డులు అధిక సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై మాట్లాడుతున్న ఇఒ శ్రీనివాసరావు

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తపల్లి

రైతుల సంక్షేమం, వారి శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని గోకవరం, నందికుంట గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. ముందుగా గోకవరం గ్రామంలో గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం నందికుంటలో ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను తహశీల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. రైతులను ఉద్దేశించి ఆర్‌డిఒ నాగజ్యోతి మాట్లాడుతూ నందికుంట గ్రామంలో 1093 పాస్ బుక్కులకు గాను 451 జాయింట్ ఎల్‌పిఎం సమస్యలు ఉన్నాయి. ఇరువురు రైతులతో రెవెన్యూ అధికారులు కలిసి ఆ సమస్యను పరిష్కారం చేసిన తర్వాత ఆ పాస్ బుక్కులు రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 326 పాస్ బుక్కులు రైతులకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులకు రెవెన్యూ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతుల పాసుబుక్కుల మీద ఉన్న ఫోటోలు తొలగించి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకంను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యం అన్నారు.

సచివాలయమా.. బందెల దొడ్డ..?

నందికుంట గ్రామంలో ఉన్న సచివాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం అపరిశుభ్రంగా ఉండడం చూసి అధికారులపై మండిపడ్డారు. సచివాలయమును బందెల దొడ్డిలా మార్చారని ఆగ్రహం వ్యక్తపరిచారు. కనీసం సచివాలయాన్ని ఎలా పెట్టుకోవాలో తెలియదా అని అధికారులను ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సచివాలయం ఇలా ఉంటే ప్రజలకు ఎంతవరకు సేవ చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. అధికారుల తీరులో మార్పు రాకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపీడీ ఏసుదాసు, టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్, మాజీ కన్వీనర్ నారపు రెడ్డి, టిడిపి మండల నాయకులు జహురుల్లా, బుచ్చిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, సుధాకర్, జానకి రాముడు, మల్లారెడ్డి, పోత నారాయణ, డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, ఏపీవో విమలమ్మ, పంచాయతీ కార్యదర్శి పార్థసారథి, వీఆర్వో కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాములపాడు : రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామన్న ఇచ్చిన మాట ప్రకారం పట్టాపాసు పుస్తకాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామ సచివాలయలో నూతన పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేశారు. తాము అధికారంలోకి వస్తే రీసర్వే తప్పులను సరిదిద్ది ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను ఇస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పటాన్ బాబు, వీఆర్వో హుస్సేన్ బాష, సర్పంచి వరప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రామకృష్ణ, వెంకటస్వామి పాల్గొన్నారు.

కొత్తపల్లి : పాసుపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆర్‌డిఒ

వెలుగోడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలను తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రైతులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గుంతకందాల గ్రామంలో దాదాపుగా 1100 పాసుపుస్తకాలు ఉన్నాయని వీటిలో 380 పుస్తకాలు జాయింట్ ఎల్పిఎంకు సంబంధించిన సమస్యతో ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాక పంపిణీ చేస్తామన్నారు. ఏమైనా తప్పులు ఉన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ సత్యనారాయణ రెడ్డి, విఆర్ఒ జేబీవుల, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



వెలుగోడు : పాసుపుస్తకాలు అందిస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్

సావిత్రిబాయి ఆదర్శంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నందికొట్కూరు టౌన్ : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపక బృందం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

చదువులతల్లి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలల్లో ఎఐఎస్ఎఫ్, ఎఐఎస్ విద్యార్థి సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి కేక్ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరయి పూలే చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ శబరి మాట్లాడుతూ... ప్రతి మహిళలోనూ ధైర్యం నింపి సావిత్రిబాయి పూలే ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ లాలు, బెస్త అశోక్ కుమార్, పాలెం బైరెడ్డి యూత్ మేఘనాథ్, స్వామినాథం, సంతోష్ పాల్గొన్నారు. **అలాగే..** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికార విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఎఫ్ఎసి ప్రిన్సిపల్ కె.రంగమని అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపల్ పి.రవి, ఐ క్యూ ఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి.పరిమళదేవి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.రఘుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఒ కె.ఖాజా హుస్సేన్, మహిళా సాధికార విభాగం సభ్యులు డాక్టర్ ఎస్.సుమలత, ఐ.లక్ష్మీదేవి, కామర్స్ అధ్యాపకుడు కమలాకర్ పాల్గొన్నారు.

ప్యాపిలి : డోన్‌లోని కెజిబివిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. జెవివి ఆధ్వర్యంలో జెవివి జిల్లా అధ్యక్షులు జి.రామ్మూర్తి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మాణిక్యం శెట్టి హాజరయి మాట్లాడారు. బాలిక విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. బాలిక విద్యకు శ్రీకారం చుట్టిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ... పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు బడులు పెట్టి, కష్టనష్టాలకు ఓర్చి భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు సుబ్బరాయుడు, బాబు, సుదర్శన్, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే.. మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాజేంద్ర అధ్యక్షతన ప్రియదర్శిని ప్రాథమికోన్నత పాఠశాలలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, జిల్లా కౌన్సిలర్ అమీర్ బాషా, రమేష్ నాయుడు, యుటిఎఫ్ సహాధ్యక్షులు నాగమణి, బ్రహ్మేశ్వరమ్మ, పక్కీరమ్మ, ప్రభావతి, లక్ష్మేశ్వరమ్మ, నాగమణి, యాస్మీన్, నస్రీన్, సంగీత, శాంతి ప్రియ, మహబూబ్ బాషా, సురేష్ పాల్గొన్నారు.

బనగానపల్లె పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈ.వెంకటరమణ గౌడ్, సమాజవాది పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ ఎస్.పాండురంగ యాదవ్, బీసీ సంఘం నాయకులు మద్దయ్య యాదవ్, శిల్పి సుబ్బరాయుడు, కుమ్మరి సురేష్ బాబు, జనసేన భాస్కర్, రాంపుల్లయ్య యాదవ్, యాదగిరి, గణ మద్దిలేటి యాదవ్, జోలాపురం తిరుపాల్, చల్లా బాలస్వామి, స్టైలో టైలర్ దస్తగిరి, సి.శ్రీనివాసులు, మౌలాలి, రిటైర్డ్ టీచర్ శివయ్య, మనోహర్, సుధాకర్ యాదవ్, గురు శేఖర్, బాలాంజనేయులు, బోయ వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు గౌడ్, రాముడు గౌడ్, బూరుగల శ్రీనివాసులు, ఎన్.బాల వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

బనగానపల్లె (రూరల్) పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.లలిత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారత సెల్ సమన్వయకర్త డాక్టర్ జి.నీతమ్మ, అధ్యాపకులు డాక్టర్ మహ్మద్ గౌస్, ఎ.కౌసల్య దేవి, డాక్టర్ జె.సుధాకర్ రెడ్డి, డాక్టర్ కె.రామకృష్ణ, రవి, రామన్న, డాక్టర్ కె.నాగతిమ్మయ్య, వరలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కస్బా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై.సుంకన్న, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులు జక్కుల విజయ, దర్బార్ ముంతాజ్ బేగంను పూలమాల వేసి సన్మానించారు. ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం, నీలి మహేశ్వరమ్మ, సిఆర్‌పి నాగచంద్రుడు పాల్గొన్నారు.

నంద్యాల (రూరల్) పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల సంఘాల జెఎసి రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బండి దేవాంతకుడు పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్‌లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండి ఆత్మకూరు ఎంఆర్‌సి భవనంలో ఉపాధ్యాయుల సన్మానానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సముద్రాల ప్రవీణ్ కుమార్, భూపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మండలంలోని మహిళా ఉపాధ్యాయులు శైలజ, కె.మహేశ్వరి, సులోచన, కౌసల్య, సావిత్రిని సన్మానించారు. ఎంఇఒలు యశోద, మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, కె.శ్రీనివాసులు, కోశాధికారి నాగ పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు నాగరాజు, పిడి. పవన్ కుమార్, సిఆర్‌పిలు అజ్మత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కోవెలకుంట్ల గాంధీ సెంటర్ లో ఉన్న జివి.కొండారెడ్డి స్మారక గ్రంథాలయంలో వేడుకలు నిర్వహించారు. ఓబయ్య, కరీం బాష, వడ్డే సుబ్బరాయుడు, బాలయ్య, గుండయ్య, మురళీ, సుబ్బారెడ్డి, దిబ్బరాజు, నారాయణ, ఆర్‌టిసి మహేశ్వరరావు పాల్గొన్నారు.

బేతంచెర్ల పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బొల్లి మద్దిలేటి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయవాది రాముడు, విలేకరి జొల్లు మద్దిలేటి, పోలా సుబ్బయ్య, బొల్లి రమేష్, బోగోలు వెంకటస్వామి, డ్యాన్స్ మాస్టర్ బెల్లం చైతన్య పాల్గొన్నారు.

రుద్రవరం ఆదర్శ పాఠశాల, కళాశాలలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ నాజియ మున్నిసా బేగం పాల్గొన్నారు.

బనగానపల్లె (రూరల్)


డోన్‌లో..

సంజామల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొలిమిగుండ్లలోని ఎపి మోడల్ స్కూల్‌లో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె.గుర్రప్ప ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అధ్యాపకులు రాముడు, శివశంకర్, గోవిందు, ఫిరోజ్, దాదా, పరమేష్, మల్లికార్జున, రంగడు, మధుసూదన్, రాధారాణి, అరుణ, గంగాదేవి, ప్రమీల ప్రియాంక, సాజిదా పాల్గొన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు మండలం సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ సాధికారిక విభాగం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.హుస్సేన్ బాష అధ్యక్ష వహించి మాట్లాడారు. మహిళ సాధికారిక విభాగపు కన్వీనర్ డాక్టర్ ఎం.పద్మ, అధ్యాపకులు టి.ఇందిరా ప్రియదర్శిని, షాహిదా బేగం, బి.మీనాక్షి, డాక్టర్ కె.రాజన్న, డాక్టర్ ఎస్.శివ నాగిరెడ్డి, ఎస్.మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ వై.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. **పాములపాడు**లోని సేవా భారతి కార్యాలయం దగ్గర బీసీ సంఘం నేత గట్టు శంకర్ గౌడ్ నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. మాల మహానాడు నాయకులు కలబండి అంకన్న, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.రామకృష్ణ, బీసీ సంఘం నేత సాయికృష్ణ, శివలక్ష్మి రెడ్డి, మేకల సుధాకర్, రాజేష్ పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో అపుస్మా నియోజకవర్గ అధ్యక్షులు టి.అమీర్ బాషా ఆధ్వర్యంలో ఛైర్మన్ హేమలత రెడ్డి, ప్రిన్సిపల్ శివరామిరెడ్డి సహకారంతో వేడుకలు నిర్వహించారు. టౌన్ సిఐ యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ తరపున హేమలత రెడ్డిని సన్మానించారు.

వెలుగోడు పట్టణంలోని గ్రంథాలయంలో శాఖ అధికారి ఎన్‌వి.సుమలత ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, మాజీ సర్పంచి, టిడిపి మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఇమ్మానుమేల్, నాగేశ్వర రావు, బలుసా రాము, పేపర్ ఏజెంట్ శివుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు శివ శంకర్ నాయక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

స్వచ్ఛరథం నిర్వహణకు దరఖాస్తులు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలంలో స్వచ్ఛరథం నిర్వహణ కోసం టెండర్ వేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ సుగుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛరథం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించేందుకు నెలకు రూ. 25 వేలు ఇవ్వనున్నటుల తెలిపారు. స్వచ్ఛరథం పర్యటించేందుకు నెలకు రూ. 21 వేయి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆధార్/పాస్ కాపీ, నివాసం లేదా సమస్త రిజిస్ట్రేషన్ రుజువు అనుభవ ధ్రువీకరణ పత్రం, స్క్రాప్ డీలింగ్, ఎమ్ఆర్ఎఫ్ ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్, జిఎస్టి మూడేళ్ల టర్నోవర్ స్టేట్మెంట్ తదితర వివరాలు ఆర్‌సి కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, భీమా ధ్రువీకరణ పత్రం, కాలుష్య ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం వంటివి దరఖాస్తుకు జత పరచాలని తెలిపారు. దరఖాస్తుదారుడు రూ. 10వేలు డిమాండ్ డ్రాఫ్టను ఎంపిడిఒ చిరునామాతో ఎంపిడిఒకు సమర్పించాలన్నారు. ఈ సొమ్ము తిరిగి చెల్లించబడదని తెలిపారు. దరఖాస్తుకు ఆఖరి గడువు ఈ నెల 6వ. తేదీ వరకు ఉంటుందన్నారు. టెండర్ ఆమోదించుటకు, రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు జిల్లా పంచాయతీ అధికారి, కన్వీనర్‌కు కన్వీనర్‌కు పూర్తి అధికారం ఉందన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టిడిపి నాయకులు శనివారం ప్లేట్లు పంపిణీ చేశారు. మండల టిడిపి కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు శెట్టి చిన్నకుమారుడు కీర్తిశేషులు వినోద్ కుమార్ జ్ఞాపకార్థం పెద్ద కుమారుడు ప్రవీణ్ కుమార్, మనవళ్లు లింగము, దీక్షిత్ వేదాన్స్‌లు దాదాపు 150 మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తిరుపాలు, గాంధీ సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐకి టిడిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలం నూతన ఎస్ఐ జయప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల టిడిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ మొల్కా గురప్ప ఎస్ఐ జయప్పను శనివారం కలిసి శాలువా పూలమాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రతిభ' పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

శ్రీశైలం మండలం సున్నిపెంటలోని ప్రతిభా పాఠశాల, గురుకుల పాఠశాలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎంఎం నాయక్ శనివారం సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలని పరిశీలించారు. ప్రతిభా పాఠశాలలో ఓవర్ హెడ్ ట్యాంక్ అండ్ సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు సంబంధిత సిబ్బందికి ఆయన ఆదేశించారు. తదుపరి ఐటిడిఎ కార్యాలయంలో క్షేత్రస్థాయిలో పలు అంశాలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వివిధ సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్‌ను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అలాగే ఇంజనీరింగ్ వర్క్, గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, మెడికల్, వెలుగు విభాగంకి సంబందించి రివ్యూ చేశారు. ఆయన వెంట ఐటిడిఎ పీఓ కె. వెంకట శివ ప్రసాద్, సహాయ ప్రాజెక్టు అధికారి సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సృజన ఉన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - రుద్రవరం

రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఒ సుమతి తెలిపారు. మండలంలోని తిమ్మనపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పొలంబడిలో ఆమె మాట్లాడారు. రబీకి సంబంధించి తిమ్మనపల్లె గ్రామంను ఎన్నుకున్నట్లు తెలిపారు. పెట్టుబడి తగ్గించి మేలైనా యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి సాధించే మెలకువలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలోకి టిడిపి నాయకులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామం టిడిపి నాయకులు సర్పంచి యుగంధర్ రెడ్డి, ఉప సర్పంచి భోగేశ్వరప్పల ఆధ్వర్యంలో బొక్కల రామకృష్ణ, నాగన్న, మాబు, కృష్ణ, తిరుపాలు తదితరులు వైసిపిలో చేరారు. వీరికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. జగనన్న నాయకత్వంపై నమ్మకంతోనే ఇతర పార్టీల నుంచి వైసిపీలోకి వలసలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నాగభూషణం రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న, జల్లా శ్రీనివాసులు, మనోహర్, మధు, రామనాయుడు, గూని నాగేశ్వరరావు, ఎస్ కాజా, గోరుమాను కొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, యంబాయి గ్రామ వైసిపి నాయకులు ధరణి కుమార్, గోపాల్, బ్రహ్మం, యోగి, చంద్రశేఖరప్ప, వెంకటరాముడు, బౌండబాష పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధం : తహశీల్దార్

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

మండలంలో రీసర్వే పూర్తి చేసుకున్న ఐదు గ్రామాల్లో రాజముద్రతో నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని, ఆయా గ్రామాల రైతులు తమ పాత పాస్ పుస్తకాలను రెవెన్యూ సిబ్బందికి అందించి కొత్త పాస్ పుస్తకాలను తీసుకెళ్లాలని తహశీల్దార్ పద్మావతి తెలిపారు. ఏ కోడూరు గ్రామంలో 1258, కాకునూరులో 477, ఎర్రగుంటలో 700, పరమటూరులో 476, పెద్దదేవలాపురంలో 729 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. జాయింట్ ఎల్పీలు తప్పులు ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు అధికారుల వద్దకు తీసుకొచ్చి సవరించుకోవచ్చని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు..

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు మండలం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ మాండ్ల శంకర్ రెడ్డిలు ప్రజాశక్తి క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజాశక్తి వార్తలు జనాల సమస్యల పైన ఉంటాయన్నారు. ప్రజాశక్తి పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్, సింగిల్ విండో చైర్మన్

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

రూ 2.50 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ భూమి పూజ

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలం తిప్పారెడ్డిపల్లె సమీపంలో రూ. 2.50 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలం వ్యవసాయంపై ఆధారపడిందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సమస్యలతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఓవర్ లోడ్ సమస్య కారణంగా పగటిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా జరగలేదని గుర్తు చేశారు. కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో 20 వేల మంది వినియోగదారులకు, రుద్రవరం, ఆలమూరు ప్రాంతాల రైతులకు సాగునీటి సరఫరాలో విద్యుత్ కష్టాలు తీరుతాయన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సహకరించిన అధికారులకు, భూమిని అందించిన రైతులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్సీ సుధాకర్ కుమార్, డిఇ శ్రీనివాసులు రెడ్డి, ఎడిఇ శ్రీనివాసులు, ఏఈ రాజశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, పర్యవేక్షణ అధికారి సుబ్రమణ్యం, మండల టీడీపీ నాయకులు ఎల్వీ రంగయ్య, ఎర్రం ప్రతాప్ రెడ్డి, అల్లాడి శేఖర్, బండారు బాలరాజు, పక్కిరయ్య గౌడ్, పేరూరు రామనాథరెడ్డి, బాచేపల్లి పత్తి నారాయణ, గాంధీ బండల శ్రీనివాసులు, నాగేంద్ర పలువురునాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్‌కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన స్వగృహంలో శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిరంతరం ఉపాధ్యాయ సమస్యలతోపాటు విద్యార్థుల ప్రగతి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షులు కె. శంకర్, జిల్లా సహాధ్యక్షులు ఎంఎస్ ఉమ్మర్, రాష్ట్ర కౌన్సిలర్ అబ్దుల్ వహీద్, జిల్లా కార్యదర్శులు శేషయ్య, పి. తులసిశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు అంబయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ సుబ్రహ్మణ్యం, రాంప్రసాద్, సురేంద్ర సింగ్, రషీద్, కృష్ణమూర్తి, రవి, మాలిక్ ఖాన్, అతరలి ఖాన్, ఆత్మకూరు, కొత్తపల్లి, వెలుగోడు మండలాలకు చెందిన ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎంపీ భూమిపూజ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జాలర్లకు లైఫ్ జాకెట్లు పంపిణీ చేసిన ఎంపి

నందికొట్కూరు పట్టణ పోలీస్ క్వార్టర్స్ ఆవరణలో (గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) వారు రూ. 39 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న చిల్డ్రన్స్ పార్కు, ఓపెన్ ఎయిర్ జిమ్ పనులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆత్మకూరు డిఎస్‌పి రామాంజీ నాయక్, పట్టణ సిఐ పి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం, పోలీసు సిబ్బంది పూలబొకేలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు రఘురామి రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, సుకూర్ మియ్య కౌన్సిలర్‌లు పి. చాంద్ బాషా, లాలు ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, మురళీధర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్షావలి, కురువ శ్రీను, వి. ఆర్ శ్రీను, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి మండలం సిద్ధేశ్వరం, జానాలగూడెం, సంగమేశ్వరం గ్రామాలకు చెందిన కృష్ణా నదిపై ఆధారపడి జీవిస్తున్న 30 మంది జాలర్లకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నివాసంలో లైఫ్ జాకెట్లను పంపిణీ చేశారు. మర బోటు నిర్వహణ సహాయకులకు గెయిల్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల సహకారంతో దాదాపు రూ.లక్ష విలువ చేసే 30 లైఫ్ జాకెట్లు ఎంపీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిద్దేశ్వరం, సంగమేశ్వరం, జానాల గూడెం బలపాలతిప్పి గ్రామాల జాలర్లు వెంకటేశ్వర్లు, తిక్కస్వామి, సాలన్న, దాసరి వెంకటేష్, దేవదాసు, చెన్నయ్య, శేఖర్, మౌలాలి, గుడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే పత్రిక.. ప్రజాశక్తి

- సిడిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్

ప్రజాశక్తి - ప్యాపిలి : ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, ప్యాపిలి మండల టిడిపి ఇన్‌ఛార్జ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను వారు శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాశక్తి దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు చేరవేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టి శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు సుదర్శన్, ప్రసాద్ రెడ్డి, చల్లా వీర, రామకృష్ణ, రంగారెడ్డి, పరమేష్, సుంకన్న, ప్రసాద్, మహేష్ పాల్గొన్నారు.

డాక్టర్లకు ఎమ్మెల్యే అభినందనలు

డాక్టర్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

ప్రజాశక్తి - మిడుతూరు : మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో చెరుకు చెర్ల గ్రామానికి చెందిన మహిళకు తొలిసారి సిజేరియన్ ఆపరేషన్‌ను చేసిన డాక్టర్లను ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డిలు శనివారం హాస్పిటల్‌కి వచ్చి అభినందించారు. డాక్టర్ సుష్మను ప్రత్యేకంగా అభిమానించారు. ఆయన మాట్లాడుతూ మిడుతూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా ప్రసవానికి వచ్చిన మహిళ ఇబ్బందుల గురి కాకుండా సిజరిన్ ఆపరేషన్ చేసి తల్లినిబిడ్డను క్షేమంగా ఉండేలా డాక్టర్లు అందరూ బాగా చేశారని అభినందించారు. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్‌లో కార్పొరేట్ హాస్పిటలకు ధీటుగా సిజేరియన్ చేసిన మిడుతూరు వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిజేరియన్‌లు చేయడంతో మిడుతూరు హాస్పిటల్‌కు మంచి పేరు వస్తుందన్నారు. ఇందులో పాల్గొన్న వైద్య బృందం తిరుపతి, ప్రజ్వల, శారద అశ్విన్ మునిస్వామి సిబ్బంది, సూర్యం శ్యామల, రత్నమ్మ, ప్రశాంతి రామథులసి, సువేద సత్యనారాయణ, జాబిన, శ్రీజ శేఖర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్యాపిలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని షాదీఖానాలో ఎన్‌సిసిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు సేకరణ కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రైతులు పండించిన కంది పంటకు క్వింటానికి రూ. 8 వేల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, మధ్యవర్తుల దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డిఎం హరినాథ్ రెడ్డి, ఏడిఏ సునీత, ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, డీటీ కిషోర్ కుమార్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేణుక లావణ్య, టి శ్రీనివాసులు, రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్, టిడిపి మండల అధ్యక్షుడు సుదర్శన్, లక్ష్మీనారాయణ, రామ్మోహన్, నాగేంద్ర, ప్రసాద్ రెడ్డి, రాంబాబు, డీసీఎంఎస్ మేనేజర్ శరణ్య, మహేష్, ఎఒ రాజేష్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఎస్ కె వలి, దస్తగిరి, శివ, ప్రసాద్, సుంకన్న, విశ్వనాథ్, రవి, నారాయణ, కదిరిప్ప, పుల్లారెడ్డి, పరమేష్, రామకృష్ణ, ప్రసాద్, వెంకట్ రెడ్డి, చల్లా వీర, రమేష్, వెంకటేష్, కాంతారావు, చంద్ర, దామోదర్ నాయుడు, మద్దిలేటి పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒస్ జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా బీసీ హుస్సేన్ రెడ్డి, ఎల్. నరసారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా ఏపీఎన్‌జిఒస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా బీసీ హుస్సేన్ రెడ్డి, ఎల్. నరసారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లా ఏపీ ఎన్‌జిఒఎస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు శనివారం స్థానిక ఎన్‌జిఒస్ భవనంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఏపీ ఎన్‌జిఒస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా టి శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులుగా ఏపీఎన్‌జిఒస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పి. శివప్రసాద్ వ్యవహరించారు. 17 పోస్టులకు గాను 17 నామినేషన్లు మాత్రమే రావడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి వై ప్రసాద్ తెలిపారు. నంద్యాల జిల్లాలోని 8 తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాధ్యక్షులు వి. దస్తగిరి రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, పద్మనాభరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నంద్యాల వారి కోర్టులో

O.S.No. 285/2024

వల్లె ఆదినారాయణ రెడ్డి. ...వాది

V/S

జి.వి.యన్. ప్రసాద్, 60 సం॥లు,
తండ్రి గల్లా రామయ్య, డెవలపింగ్ ఆఫీసర్,
యల్.ఐ.సి. ఆఫీస్, ఆర్.యస్. రోడ్డు నంద్యాల టౌన్.
సాయి అపార్ట్మెంట్స్, యస్.బి.ఐ. కాలనీ, నంద్యాల టౌన్
నంద్యాల మండలం, నంద్యాల జిల్లా. ...ప్రతివాది

పై నెంబరు దావా యందు వాది పేర ప్రతివాది వ్రాయించి యిచ్చిన ప్రామిసరి నోటు మొత్తము వడ్డీతో కలిపి రాగోరి ప్రతివాది పైన దావా దాఖలు చేసియుంటున్నారు. సదరు దావాలో ప్రతివాదియైన నీకు సమన్లు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందు వల్లను, అందు నిమిత్తం ప్రతివాదివైన నీ పైన పేపరు పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు జారీ చేయుటకు ఇచ్చిన కోర్టు ఉత్తర్వు మేరకు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని 08-01 -2026 వ తేదీ ఉదయం 10-30 గం॥లకు హాజరై నీ ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనంతట పై కోర్టు వారు నీ పరోక్షమందు దావాను పరిష్కరించుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 08-01-2026

ఇట్లు
శ్రీ యం.ప్రతాప్ రెడ్డి
వాదిపరం అడ్వకేట్,
నంద్యాల

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), నంద్యాల

O.S.No.1042/2019

వంటేద్దు రాములమ్మ. ...వాది

- వర్సెస్ -

దూదేకుల మస్తాన్ తండ్రి మాబుసా తిమ్మాపురం
గ్రామం మహానంది మండలం నంద్యాల జిల్లా
...ప్రతివాది

ప్రతివాదికి దావ సామాన్

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన నీ పైన దావా ప్రామీసరి నోటు అసలు వడ్డీ రాగోరి దావ దాఖలు చేసి ఉంటున్నారు. నీకేమైనా ఆక్షేపనలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట తేది: 8-1-2026 న ఉదయం 10.30 గంటలకు మీరు గాని మీ తరుపు లాయర్ గాని హాజరైమీ అక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానిం చుదురని తెలియచేయడమయినది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది. 8-1-2026

ఇట్లు
R.**నటరాజ్,**
B.**హరిప్రసాద్,**
వాదిపరం అడ్వకేట్స్,
నంద్యాల

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నంద్యాల వారి కోర్టులో

IA. No. 1404/2024 IN OS.No.285/2024

వల్లె ఆదినారాయణ రెడ్డి. ...వాది/పిటిషనర్

V/S

జి.వి.యన్. ప్రసాద్, 60 సం?లు,
తండ్రి గల్లా రామయ్య, డెవలపింగ్ ఆఫీసర్,
యల్.ఐ.సి. ఆఫీస్, ఆర్.యస్. రోడ్డు నంద్యాల టౌన్.
సాయి అపార్ట్మెంట్స్, యస్.బి.ఐ. కాలనీ, నంద్యాల టౌన్
నంద్యాల మండలం, నంద్యాల జిల్లా.
...ప్రతివాది/ రెస్పాండంట్

నోటీసు ప్రకటన

పిటిషన్ షెడ్యూల్ దాఖలా రెస్పాండెంట్ గారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ (ఎర్న్డ్ లివ్ సాలరీ) పై జప్తు కోరిన పై నెంబర్ పిటిషన్ లో రెస్పాండెంట్ అయిన నీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయడమైనది. కావున తమరికి ఏమైనా ఆక్షేపనలు ఉన్నాయెడల తేదిన 08-01 -2026 వ తేదీ ఉదయం 10-30 గంటలకు హాజరై నీ ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనంతట పై కోర్టు వారు నీ పరోక్షమందు దావాను పరిష్కరించుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 08-01-2026

ఇట్లు
శ్రీ యం.ప్రతాప్ రెడ్డి,
వాదిపరం అడ్వకేట్, నంద్యాల